# NSS Special Camp Organized at six nearby Villages

# Day 4

తేది: 05.03.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రత్యేక క్యాంపుల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం కార్యక్రమాలను కొనసాగించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, యూనిట్ - 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎస్.చిన్నరెడ్డయ్య ఆధ్వర్యంలో కనమనపల్లె, యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.గోపాల్ ఆధ్వర్యంలో కుప్పిగానిపల్లె గ్రామంలో, యూనిట్-3, యూనిట్-4 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.డి.శ్రీప్రియ ఆధ్వర్యంలో యామగానిపల్లె గ్రామంలో, యూనిట్-5 ప్రోగ్రామ్ ఆపీసర్ డా.ఎమ్.సి.కేశవమూర్తి ఆధ్వర్యంలో అగరం గ్రామంలో, యూనిట్-6 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.మెర్సీజ్యోతి ఆధ్వర్యంలో జ్యోగిండ్లు గ్రామంలో ప్రత్యేక క్యాంపులను కొనసాగించారు.

నాల్గవ రోజు ప్రత్యేక క్యాంపులో భాగంగా గ్రామస్థులకు, పాఠశాలల విద్యార్థులకు మద్యపానం సేవించడం వలన జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ప్రదర్శనల రూపంలో మద్యపానం వలన జరిగే నష్టాలు, అనార్థాల గురించి వివరించారు. అనంతరం అంటురోగాల గురించి, అవి వ్యాప్తి చెందకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఎప్పటికప్పుడు చేతులను శుభ్రం చేసుకునే అలవాటును అలవర్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీంతో పాటు గ్రామాల్లోని మహిళల వద్దకు వెళ్ళి ఇళ్ళు, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ చెత్తబుట్టను వినియోగించాలని కోరారు. తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరుగా నిల్వ చేయాలని కోరారు. చెత్తలను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా ఒకే చోట డంప్ చేసి పంచాయితీ సిబ్బందికి అప్పగించాలని కోరారు. అదేవిధంగా చెట్ల పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగించారు.

వారం రోజుల పాటు జరిగే ఈ ప్రత్యేక క్యాంపులో ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య తెలిపారు.






NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Koppam - 517 426, Chittoor Dist., AP
SPECIAL CAMP
NIT - IV
NSS Co-ordinator
Dr.S.Chinna Reddaiah


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
PECIAL CAMP
NSS UNIT - IV
NSS Co-ordinator
Dr.S.Chinna Reddaiah


గ్రామ సచివాలయము




UNIVERSITY


SPECIAL CAMP
NSS UNIT - II
Dr.V.Gopal


DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP
NSS UNIT - II




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, Chittoor Dist., AP
SPECIAL CAMP
NSS UNIT - VI
Programme Officer Unit-VI
Dr.V.Mercy Jyothi
NSS Co-ordinator
Dr.S.Chinna Reddaiah


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP
2020-3-5 13:10

